తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
ఆదివారం
28 జూన్ 2026
పేజీలు : 8
Follow :

## రైతు సంక్షేమ హోమ పూర్ణాహుతిలో పాల్గొన్న మంత్రి తుమ్మల




**భద్రాచలం జూన్ 27 (జనంసాక్షి)**
భద్రాచలంలోని రామాలయం రోడ్డులో శ్రీ కల్పవృక్ష నరసింహ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న రైతు సంక్షేమ హోమంలో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. ముందుగా భద్రాచలం చేరుకున్న మంత్రి కార్యకర్తలను కలిసి అనంతరం వారితో ఆలయం వద్దకు వెళ్లారు. ఆలయం వద్దకు వెళ్లిన మంత్రికి ఆలయ అర్చకులు శ్రీకృష్ణ చైతన్య స్వామి మంగళ వాయిద్యాలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం కల్ప వృక్ష నరసింహస్వామి వారి ఎదుట ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి రైతు సంక్షేమం కోసం గత కొన్ని రోజులుగా జరుగుతున్న హోమం పూర్ణాహుతి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. మంత్రినీ ఆలయ అర్చకులు శాలువాతో సత్కరించి వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ 32 నరసింహ ఆలయాల నుంచి మట్టిని తీసుకువచ్చి భద్రాచలంలోని కల్పవృక్ష నరసింహస్వామి వారి ఆలయంలో రైతు సంక్షేమం కోసం హోమం నిర్వహిస్తున్నారని తెలిపారు. అనంతరం ఈ మట్టిని భూమిలో కలిపి రాష్ట్రం తో పాటు దేశం మొత్తం పాడిపంటలు మంచిగా పండాలని ఈ హోమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులంతా క్షేమంగా ఉండాలని పాడిపంటలతో వర్ధిల్లాలని మంత్రి కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం భద్రాచలంలోని కూనవరం రోడ్డులో నిర్మాణంలో ఉన్న నూతన కరకట్టను మంత్రి పరిశీలించారు.

## ఏసీబీకి చిక్కిన పంచాయతీ కార్యదర్శి



**ముదిగొండ (జనంసాక్షి):**
ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం బాణాపురం పంచాయతీ కార్యదర్శి తమ్మిశెట్టి సురేశ్‌ను శనివారం ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ రమేష్ కథనం మేరకు.. ముదిగొండ మండలం బాణాపురానికి చెందిన ఓ రైతు తన తండ్రి ఇచ్చిన ఐదు గుంటల స్థలంలో రేకుల గది నిర్మాణానికి, ఇంటి నంబర్ కోసం గత నెల 19న దరఖాస్తు చేసుకున్నాడు. ఇంటి నిర్మాణం అనుమతి, ఇంటి నంబర్ కేటాయించటానికి పంచాయతీ కార్యదర్శి సురేష్.. బాధితుడ్ని రూ .40వేలు లంచం డిమాండ్ చేశారు. అంత నగదు ఇచ్చుకోలేనని రూ .25 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. అనంతరం ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. శనివారం ముదిగొండలోని రైతు వేదిక వద్ద బాధితుడి వద్ద నుంచి రూ.25 వేలు లంచం తీసుకుంటుండగా సురేశ్‌ను రెడ్ హ్యాండ్‌డెగా పట్టుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ రమేష్ తెలిపారు. అనంతరం బాణాపురం గ్రామ పంచాయతీ కార్యాలయానికి తీసుకొచ్చి విచారణ చేపట్టారు. అక్కడ ఉన్న పలు రికార్డులను తనిఖీ చేశామన్నారు.




## ఇందుగుల రెవిన్యూ పరిధిలో భూమి తగాదాలు

### పోలీసులు ఉండగానే మహిళా రైతు ఆత్మహత్యా యత్నం

### పోలీసుల ఏకపక్ష వైఖరే కారణమంటూ బాధితుల ఆరోపణ

**మాడుగులపల్లి,జూన్ 27 (జనం సాక్షి):** మండల పరిధిలోని ఇందుగుల గ్రామ రెవిన్యూ పరిధిలో భూమి తగాదాల నేపథ్యంలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసు కుంది వివాద సమాచారం అందుకున్న పోలీస్ సిబ్బంది శుక్రవారం క్షేత్రస్థాయి కి చేరుకున్న తర్వాతే ఈ ఘటన జరగడం స్థానికంగా కలకలం రేపింది ఈ ఘటన వెనుక పోలీసుల నిర్లక్ష్యం, ఏకపక్ష వైఖరి ఉందంటూ బాధిత కుటుంబ సభ్యులు, సదరు మహిళా రైతు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.

**బాధితుల కథనం ప్రకారం**
గత కొన్ని రోజుల క్రితం ఎదుటి పక్షం వారు తమపై పోలీసులకు ఫిర్యాదు చేశారని, దానికి ప్రతిగా తాము కూడా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు ఇచ్చేందుకు ప్రయత్నించగా పోలీసులు తమ ఫిర్యాదును తీసుకోలేదని బాధితురాలు ఆరోపిస్తోంది తమకు కనీసం ముందస్తు సమాచారం ఇవ్వకుండా, శుక్రవారం నాడు పోలీసులు ఒక్కసారిగా ఎదుటి పక్షంతో కలిసి క్షేత్రస్థాయికి (ఫీల్డ్ మీదికి) చేరుకున్నారని మిగతా 2లో

# రామాలయ పునరుద్ధరణ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలి..

○ వచ్చే గోదావరి పుష్కరాల నాటికి పనులు పూర్తయ్యేలా చూడాలి..

○ పునరుద్ధరణ పనులకు పూజలు చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యే డా. తెల్లం..



**భద్రాచలం జూన్ 27 (జనంసాక్షి)**
భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయ పునరుద్ధరణ, అభివృద్ధి పనులకు తొలి అడుగు పడింది. శనివారం రూ.200 కోట్లతో చేపట్టే పనులకు జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావులు పూజలు చేసి పనులను అధికారికంగా ప్రారంభించారు. తొలుత రామాలయంకు చేరుకున్న వారు ఆలయంలో మూలవరుల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రామాలయ పశ్చిమ ప్రవేశం వద్ద ఉదయం 7.30 గంటలకు ఆలయాభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టి, పసుపు, కుంకుమ చల్లి రామాలయ వైదిక సిబ్బంది మంత్రోచ్చారణల నడుమ పనులను అధికారికంగా ప్రారంభించారు. అలాగే డోజరుతో మట్టిని తీసి కూల్చివేత పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావులు మాట్లాడుతూ దేశంలోనే ప్రసిద్ధిగాంచిన భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి దేవస్థానం మాడవీధులు భక్తులకు సౌకర్యంగా ఉండేలా నిర్మాణాలు చేపట్టి దేవస్థానమును టెంపుల్ సిటీగా రూపొందించడానికి రూ.350 కోట్లతో అంచనాలను రూపొందించి రూ.200 కోట్లు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. భద్రాచలంకు అధిక సంఖ్యలో భక్తులు వస్తున్నందున వారు ఎటువంటి ఆటంకాలు లేకుండా దర్శనం చేసుకునేలా సౌకర్యాలు కల్పిస్తూ పునరుద్ధరణ పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. 2027 జూన్ మాసంలో ప్రారంభమయ్యే గోదావరి పుష్కరాల నాటికి పూర్తిస్థాయిలో దేవస్థానం పునరుద్ధరణ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయం ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకని, ఆలయ పునరుద్ధరణ పనులను ఆగమ శాస్త్ర నిబంధనలకు అనుగుణంగా, సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్త పద్ధతిలో నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పునరుద్ధరణ పనుల సందర్భంగా ఆలయ పవిత్రతకు, ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ఎలాంటి భంగం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి నిర్మాణ ప్రక్రియను వేద పండితులు, ఆగమ శాస్త్ర నిపుణుల సూచనల మేరకు చేపట్టాలని వారు పేర్కొన్నారు. అదేవిధంగా, పనుల కారణంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు చేయాలని, స్వామివారి దర్శనం, నిత్య పూజలు, అర్చనలు, ఇతర సేవలు నిరంతరాయంగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భక్తుల రాకపోకలు, క్యూ లైన్లు, తాగునీరు, పరిశుభ్రత, భద్రత తదితర అంశాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. పునరుద్ధరణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తూ, నిర్ణీత గడువులో పనులను పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర రావు, ఇరిగేషన్ ఈ ఈ జానీ, భద్రాచలం డిప్యూటీ తహసీల్దారు దనియాల వెంకటేశ్వర్లు సర్పంచ్ పూణెం కృష్ణ ,ఈవో గ్రామపంచాయతీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఇందుగుల రెవిన్యూ పరిధిలో భూమి తగాదాలు

**పోలీసులు ఉండగానే మహిళా రైతు ఆత్మహత్యా యత్నం**

**పోలీసుల ఏకపక్ష వైఖరే కారణమంటూ బాధితుల ఆరోపణ**

బాధితులు వాపోతున్నారు తమ వాదనను కనీసం వినకుండా అధికారులు ప్రవర్తించిన తీరుతో తీవ్ర ఆందోళనకు, మనస్తాపానికి గురై, ఆ ఆవేదనతోనే తాము పురుగుల మందు తాగడానికి ప్రయత్నించినట్లు బాధితురాలు పేర్కొంది.

**స్థానికంగా జరుగుతున్న చర్చ**

మరోవైపు, పోలీసులు క్షేత్రస్థాయికి వెళ్లిన తర్వాత మహిళ మందు తాగేందుకు ప్రయత్నించగా, అక్కడే ఉన్న పోలీస్ సిబ్బంది ఆమెను కాపాడే క్రమంలో చేతిలోని మందు డబ్బాను గుంజుకున్నట్లు స్థానికుల ద్వారా తెలుస్తోంది అయితే, ఆ పెనుగులాట జరుగుతున్న సమయంలో పురుగుల మందు సదరు మహిళ కంట్లో పడినట్లు సమాచారం ఎదుటి పక్షం ఫిర్యాదుపై వెంటనే స్పందించి, తమ ఫిర్యాదును కనీసం తీసుకోకుండా పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం వల్లే ఈ హైడ్రామా చోటుచేసుకుందని స్థానికంగా తీవ్ర చర్చ నడుస్తోంది.



## మేళ్లచెరువు కేజీబీవీలో 7 నూతన తరగతి గదుల బ్లాక్ ప్రారంభం

### రూ.40 లక్షలతో రౌండ్ టేబుల్ ఇండియా, లేడీస్ సర్కిల్ ఇండియా, పీ అండ్ జీ శిక్ష సేవలు

**మేళ్లచెరువు మండలం జనంసాక్షి**

మేళ్లచెరువు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన 7 తరగతి గదుల స్కూల్ బ్లాక్‌ను శనివారం ప్రారంభించారు.రౌండ్ టేబుల్ ఇండియా - ఫ్రీడమ్ త్రూ ఎడ్యుకేషన్, లేడీస్ సర్కిల్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో పీఎల్ఎంఎఫ్ విజయవాడ రౌండ్ టేబుల్ 68, పీఎల్ఎంఎఫ్ విజయవాడ లేడీస్ సర్కిల్ 52 ఈ ప్రాజెక్టును చేపట్టాయి. పీ అండ్ జీ శిక్ష భాగస్వామ్యంతో, ట్వి. అద్వైత కలూరి, ఎమ్/ఎస్ ఆర్ఎస్ఎం ఆటోకాస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కోయంబత్తూర్ ఆర్థిక సహకారంతో ఈ భవనాన్ని నిర్మించారు.27 జూన్ 2026న ఈ ప్రాజెక్టును ఏరియా 9 చైర్‌పర్సన్ దీపా శర్మ, ఏరియా 9 చైర్మన్ ఎల్ఎంఎఫ్ టిఆర్ కౌశిక్ యక్కల ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎల్ఎంఎఫ్ క్ర. అలేఖ్య కాట్రగడ్డ, ఎల్ఎంఎఫ్ టిఆర్ మోహన్ కాట్రగడ్డ, ఎల్ఎంఎఫ్ క్ర. ప్రశాంతి వేములపల్లి, టిఆర్ అనిరుధ్ సోంపల్లి, ఎంఈఓ గొల్లపల్లి బ్రహ్మారెడ్డి, ప్రధాన ఉపాధ్యాయురాలు, కందిబండ సర్పంచ్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, నాణ్యమైన విద్యా వాతావరణం కల్పించడమే తమ లక్ష్యమని, ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా విద్యా అభివృద్ధి కోసం సుమారు రూ.100 కోట్లు వెచ్చిస్తున్నామని తెలిపారు. కొత్త తరగతి గదులతో విద్యార్థినులకు మెరుగైన వసతులు అందుబాటులోకి వచ్చాయని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## 5 ఏళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించండి..

**చింతపల్లి, జూన్ 27(జనంసాక్షి)**



5 ఏళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని మండల వైద్యాధికారి డా. శ్రీదేవి అన్నారు..చింతపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 28న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సమీపంలోని పోలియో బూత్‌లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పోలియో చుక్కలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అలాగే జూన్ 29, 30 తేదీల్లో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి మిగిలిన చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారని వెల్లడించారు.ఆమె మాట్లాడుతూ 0 నుంచి 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా రెండు చుక్కల పోలియో మందు వేయించాలని ఆమె కోరారు. గతంలో పిల్లలకు ఎన్నిసార్లు పోలియో చుక్కలు వేసినా, ఈ విడతలో కూడా తప్పకుండా వేయించాలని సూచించారు.పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని డా. శ్రీదేవి పేర్కొన్నారు. ప్రతి తల్లిదండ్రి తమ 5 ఏళ్లలోపు పిల్లలను సమీప పోలియో కేంద్రానికి తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## పీహెచ్‌సీల్లో మెరుగైన వసతులు కల్పించాలి: సీపీఎం డిమాండ్

**మాడ్గులపల్లి, జూన్ 27 (జనంసాక్షి):** మాడ్గులపల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీ), ఉప కేంద్రాలలో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు శనివారం మండలంలోని పలు ఆరోగ్య ఉప కేంద్రాలను సీపీఎం పార్టీ నాయకుల బృందంతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో సందర్శించారు ఈ సందర్భంగా ఆసుపత్రుల్లోని పరిస్థితులను, రోగులు సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం సుధాకర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ మాడ్గులపల్లి మండలం ఏర్పడి పదేళ్లు గడుస్తున్నా, నేటికీ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు మండలంలోని తోపుచర్ల, పాములపహాడ్, ఆగామోత్కూర్, ఇందుగుల ఉప కేంద్రాలలో కరెంట్, టాయిలెట్స్, తాగునీరు వంటి కనీస మౌలిక సదుపాయాలు లేక రోగులు, గర్భిణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రతి ఉప కేంద్రానికి తక్షణమే సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు ఆగామోత్కూర్ గ్రామంలో నాలుగేళ్ల క్రితం మంజూరైన పల్లె దవాఖానా భవన నిర్మాణం నేటికీ పూర్తి కాకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు ఉన్నత వైద్యాధికారులు వెంటనే స్పందించి, పెండింగ్ పనులను పూర్తి చేయించి దవాఖానాను అందుబాటులోకి తీసుకురావాలన్నారు అలాగే మండలంలోని ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీగా ఉన్న డాక్టర్లు, సిబ్బంది పోస్టులను యుద్ధప్రాతిపదికన భర్తీ చేయాలని కోరారు అనంతరం పాములపహాడ్ కేంద్రంలో డాక్టర్, సిబ్బందితో మాట్లాడి పేద రోగులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు ఈ





కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, మండల నాయకులు దేవిరెడ్డి అశోక్ రెడ్డి, పుల్లెంల శ్రీఖర్, పతాని శ్రీను, తంగెళ్ళ నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్లందరూ భాగస్వాములు కావాలి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలే చంద్రశేఖర్

**వలిగొండ, జున్ 27 (జనంసాక్షి)**

సర్ పక్రియలో ఓటర్లందరూ భాగస్వామ్యం కావాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలే చంద్రశేఖర్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒకరికి ఒకే ఓటు ఉండాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం కార్యక్రమాన్ని తీసుకొచ్చిందన్నారు. కాంగ్రెస్ ,బిఆర్ఎస్ పార్టీలు ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చి అయోమయానికి గురి చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మందుల నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ మైసొల్ల మత్స్యగిర, ప్రధాన కార్యదర్శి గంగాధరి దయాకర్, వార్డ్ నెంబర్ దంతూరి అరుణ్, నారి లింగస్వామి, జంగయ్య, బుంగమట్ల మహేష్, కీర్తి వెంకటేశం, రాదరపు మల్లేశం, మైసొల్ల చిన్న మచ్చ గిరి తదితరులు పాల్గొన్నారు.

## చలో కొడంగల్ బ్యానర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

**వలిగొండ, జున్ 27(జనం సాక్షి )**



ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం కొడంగల్ లో జరిగే కృతజ్ఞత ర్యాలీ బ్యానర్ ను ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీ నెరవేర్చినందుకు కేకే కమిటీని నియమించిందని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతిని ప్రతిహామీని నెరవేరుస్తుందని ఆయన అన్నారు. ఉద్యమకారులు చేపట్టే కృతజ్ఞత ర్యాలీ కార్యక్రమం అభినందనీయమని ఫోరం నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుంభ వెంకట్ పాపిరెడ్డి, ఉపసర్పంచ్ మల్గ మాధవి,ఉద్యమకారుల ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, కల్లెం లక్ష్మారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రవీందర్ గౌడ్, గౌరవ సలహాదారుడు బత్తిని సహదేవ్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు పల్సం సతీష్ గౌడ్ , గరిసె రవి,చిలుగూరి సత్తిరెడ్డి, కదిరేని స్వామి, బోడిగె సుదర్శన్,ఐటిపాముల పుష్ప, దండ మల్లికార్జున్, కొండూరు సత్తయ్య, ఎదురుగట్ల పెద్దయాదగిరి, చిన్న యాదగిరి, లక్ష్మయ్య,సందయ్య, తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

## ప్రజలు సమస్యలను వెంటనే పరిష్కరించాలి :ఎమ్మెల్యే కుంభం

**వలిగొండ, జున్ 27 (జనంసాక్షి)**

భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తన సొంత ఊరైన వలిగొండలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణం లోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పర్యటనలో భాగంగా పలువురు కుటుంబా లను పరామర్శించి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేశారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తన చిన్ననాటి ప్రాణమిత్రుడు రామచంద్రు ముదిరాజ్ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి, ఆ కుటుంబానికి రూ.1,00,000 ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ సర్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రెడ్డి వలిగొండ లోతమ నివాసంలో ఓటర్ వివరాలు ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులకు, బూత్ లెవెల్ సిబ్బందికి తమతో పాటు కుటుంబ సభ్యుల వివరాలను ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేసుకున్నారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ వివరాలను పరిశీలించి, ఎన్యూమరేషన్ ప్రక్రియకు సహకరించాలని ఎమ్మెల్యే ప్రజలకు పిలుపునిచ్చారు.



# రైతుల్లో విశ్వసనీయత కోల్పోతున్న ప్రభుత్వం

- సీతారామ పూర్తికి నిర్థిష్ట గడుపు ప్రకటించాలి
- రైతు బరోసా సంపూర్ణంగా అందిస్తారా?
- హామీల అమలుకు కృషి చేయండి
- మీడియా సమావేశంలో సి.పి.ఐ నేత బాగం




**ఖమ్మం కార్పొరేషన్, జూన్, 27 (జనంసాక్షి)**
ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం రైతులకు సంబంధించిన సంక్షేమ పథకాలు సంపూర్ణంగా పూర్తిచేయక పోవడంతో రైతుల్లో ప్రభుత్వం పట్ల విశ్వసనీయత సన్నగిల్లుతున్నదని సి.పి.ఐ నేత తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు భాగం హేమంతరావు తెలిపారు. రైతుల్లో ఉన్న అసంతృప్తి అగ్రహంగా మారక ముందే రైతులకు సంబంధించిన పథకాలను పూర్తిచేయకపోవడంతో పాటు ఖమ్మం జిల్లాలో అతి పెద్ద జనవరులుగా వున్న సీతారామ ప్రాజెక్టు ఎప్పటి లోగా పూర్తిచేస్తారో రైతు ఆశిర్వాద సభ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించాలని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సి.పి.ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మిడీయా సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ సి.పి.ఐ గోదావరి నీటిని ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులకు అందించాలని అనేక చారిత్రక సమరశీల పోరాటాలను నిర్వహించిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా దుమ్ముగూడెం ప్రాజెక్టు ప్రారంభమైందని, ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావం తరువాత అది సీతారామ ప్రాజెక్టుగా రూపాంతరం చెందిందన్నారు. రూ.11300 కోట్ల అంచనాలతో ప్రారంభమైన సీతారామ అంచెలంచలుగా పెరిగి నిర్మాణం వ్యయం 19365 కోట్లకు చేరిందని ప్రభుత్వాలు మారుతున్నాయని సీతారామ పూర్తికావడం లేదన్నారు. కొన్ని ఫ్యాకేజీలలో పనులు ఇంకా ప్రారంభం కాలేదని పంటకాలువల త్రవ్వకాలకు ఇటీవలే టెండర్లు పూర్తిచేశారని హేమంతరావు తెలిపారు. కాంగ్రెస్ మూడు బడ్జెట్లలతో కలిపి రూ.1000 కోట్లు కూడా ఖర్చు చేయలేదన్నారు. పూర్తిస్థాయిలో బడ్జెట్ను కేటాయించి కాలయాపన లేకుండా సీతారామాను పూర్తి చేసి ఏదు లక్షల ఎకరాలకు సాగునీటిని అందించాలని సి.పి.ఐ ఖమ్మం జిల్లా సమితి పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. లింక్ కెనాల్పై ఉన్న శ్రద్ధ సీతారామాపై స్థానిక మంత్రులకు లేదన్నారు. రైతు బరోసా రైతు రుణమాఫీ పంటల బీమా విషయంలో ఈ ప్రభత్వం మాట తప్పడంతో రైతులు తీవ్ర అసంతృప్తితో ఉందన్నారు. రుణమాఫీకి సంబంధించి విడుదల చేసి జి.ఓలో 2 లక్షల రుణం పైపడిన రైతుల రుణాలు సైతం మాఫీ చేస్తామని చెప్పారని ఎందుకు చేయలేదోఈ ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. రైతు బరోసా ఇప్పటికే రెండు సార్లు పూర్తిగా ఎగవేసి గత రబీలో రెండు ఎకరాలతో సరిపుచ్చారన్నారు. ఆశీర్వాద సభలో రైతు బరోసా అర్హత కలిగిన రైతులందరికీ పూర్తిస్తాయిలో అందిస్తేనే అది ఆశీర్వాద సభ అవుతుందని హేమంతరావు తెలిపారు. బరోసాపై స్పష్టత ఇవ్వనిఈ ప్రభుత్వం ఇప్పడైన పూర్తి స్థాయిలో ఇస్తుందా అనే అనుమానం వస్తుందని దేవుళ్ళపై ప్రమాణం చేసి ఈ హామీలైన పూర్తిస్థాయిలో అమలు పర్చాలన్నారు. ఏ రాష్ట్రంలోను పంటల బీమా లేకుండా లేదని, పంటల బీమా పథకాన్ని తక్షణం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.



# స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ విద్యార్థిని ప్రతిభ

**ఖమ్మం, (జనంసాక్షి) :**
స్థానిక శ్రీనగర్‌కాలనీలోని రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థిని సి.హెచ్.అన్విత ఇన్‌స్పైర్ మానక్-2023 పాల్గొని ఫుట్‌ప్రెస్ నెమాటిక్ లిఫ్టర్ జాక్ ప్రాజెక్ట్‌ను ప్రదర్శించి జిల్లా, రా ష్టస్థాయిలలో విజయాన్ని సాధించి, జాతీయస్థాయికి ఎంపికైనది. మరోసారి జాతీయ సాంకేతిక విజ్ఞాన సంస్థ వరంగల్ నిర్వహించిన ఇన్‌స్పైర్ మానక్ మెంటార్‌షిప్ వర్క్‌షాప్-2026 నిట్ వరంగల్ లో తన ప్రాజెక్ట్‌ను ప్రదర్శించి సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ నిట్ వరంగల్ , సైంటిస్ట్ మరియు నిట్ ఇన్‌స్పైర్ మానక్ వారి నుండి సర్టిఫికెట్‌ను పొంది తన సత్తా చాటింది. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ, ఫుట్‌ప్రెస్ నెమాటిక్ లిఫ్టర్ జాక్ ప్రాజెక్ట్‌ను ఇన్‌స్పైర్ మానక్ మెంటార్‌షిప్ వర్క్‌షాప్-2026 ఔమి వరంగల్ లో ప్రదర్శించి ప్రతిభ చూపిన స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థిని సి.హెచ్.అన్వితను అభినందిస్తూ బహుళ అంతస్థుల భవనాలను నిర్మించే కార్మికులకు ఉపయోగపడే విధంగా నూతన సాంకేతిక పరిజ్ఞానంతో వారి పనులను సురక్షితంగా చేసుకోవడానికి వినూత్న ఆలోచనలతో సమాజంలోని సమస్యలకు పరిష్కారం చూపిస్తూ నిర్మించిన ఈ ప్రాజెక్ట్ ఎంతో విలువైనది మరియు కార్మికులకు ఉపయోగకరమైనదని, విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతూ విద్యను సామాజిక సమస్యలకు పరిష్కారాలు చూపించే విధంగా విద్యాభోదన చేస్తున్నామని తెలియజేసి, విద్యార్థులను మరియు ఉపాధ్యాయ బృందాన్ని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చంద్రుగొండలో పల్స్ పోలియో అవగాహన ర్యాలీ నిర్వహణ



చంద్రుగొండ, జూన్ 27 (జనం సాక్షి):
జూన్ 28, 2026 (ఆదివారం) నిర్వహించనున్న పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం శనివారం చంద్రుగొండలో ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పల్స్ పోలియో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ర్యాలీని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాము ప్రారంభించారు.అనంతరం అధికారులు, సిబ్బంది, విద్యార్థులతో కలిసి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి ప్రజలకు పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని, తల్లిదండ్రులు సమీప పోలియో బూత్‌కు తీసుకువచ్చి చుక్కలు వేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సీహెచ్ఓ) హరికృష్ణ, హెల్త్ సూపర్వైజర్ పూర్ణరావు, హెల్త్ విజిటర్ బుజ్జమ్మ, ఏఎన్ఎంలు ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి, లక్ష్మి, ఝాన్సీ రాణి, వెంకట ముత్యం, సక్కుబాయి, సుజాత, చంద్రకళ, రాధ, శాంతి, హెచ్ఏ శ్రీను, ఆశా కార్యకర్తలు కుమారి, పుణ్యవతి, ప్రవలిక, చంద్రుగొండ గ్రామ సర్పంచ్ శ్రీమతి రుక్మిణి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల పి.ఈ.టి., హైస్కూల్ మరియు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# అమ్మపాలెంలో భక్తిశ్రద్ధలతో మొహారం సంబరాలు

**కొణిజర్ల, (జనంసాక్షి) :**
అమ్మపాలెం గ్రామంలో మొహారం పండుగను భక్తిశ్రద్ధలతో, ప్రవ్ శాంత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ముస్లిం సోదరులు ఇమామ్ హుస్సేన్ త్యాగాన్ని స్మరించుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మతాలకు అతీతంగా గ్రామ ప్రజలు వేడుకల్లో పాల్గొని పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మొహారం పండుగ త్యాగం, ధైర్యం, న్యాయం వంటి విలువలను చాటిచెప్పే పవిత్ర సందర్భంగా గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా 11 రోజుల పాటు ఉపవాస దీక్షలతో మొహారం సంబరాలు సోదరభావంతో కొనసాగాయి. గ్రామ ప్రజల ఐక్యత, పరస్పర గౌరవం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌తో పాటు మొహారం కమిటీ అధ్యక్షుడు షేక్ గాలిబ్ పాషా, షేక్ హుసేన్, షేక్ రంజాన్, షేక్ లాల్ సైదులు, షేక్ కరీం పాషా, షేక్ సైదులు, షేక్ గలీబ్, షేక్ లాల్ సాహెబ్, షేక్ నాభి, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు సమితి సింగారం ప్రజా సంత ప్రారంభం

## సమితి సింగారం గ్రామ పంచాయతీ పరిధిలో సంత (అంగడి)



**మణుగూరు, జూన్ 27 (జనంసాక్షి):**
వినియోగదారులకు తక్కువ ధరకే కూరగాయలు పండ్లు లభిస్తాయని సమితి సింగారం గ్రామ పంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు అన్నారు.మణుగూరు బస్ డిపో పక్కన నూతన సంత (అంగడి) ప్రారంభిస్తున్నామని ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చిరు వ్యాపారులకు,రైతులకు సంత ఎంతోగానో ఉపయోగ పడుతుందని అలాగే వినియోగదారు లకు అందుబాటులో తక్కువ ధరకే నాణ్యమైన తాజా కూరగాయలు పండ్లు లభిస్తాయని అన్నారు.సంత ఏరియాలో ఎవరైనా దుకాణం పెట్టాలనుకుంటే సమితి సింగారం గ్రామ పంచాయతీ కార్యదర్శి లేదా సర్పంచ్ ఉపసర్పంచ్ లను సంప్రదించవచ్చన్నారు. అమ్మకం దారులకు, వినియోగదారులకు మౌలిక సదుపాయాలు త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనుమతులు లేకుండా దుకాణాలు పెట్టిన కల్తీ ఆహార పదార్థాలు అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఆదివారం సాయంత్రం 4 గం,, ల నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్వహించబడునని తెలిపారు.



## సర్ ప్రక్రియకు హాలియా మున్సిపాలిటీ

# ప్రజలు సహకరించాలి

### చైర్మన్ చింతల చంద్రారెడ్డి

**హాలియా: జూన్ 27 జనంసాక్షి**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (గాఎఖీ) కార్యక్రమంలో ప్రజల పూర్తి భాగస్వామ్యం అవసరం అని హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం నుంచి ప్రారంభమైన ఈ ప్రత్యేక సమగ్ర సవరణలో (గాఎఖీ) బి.ఎల్.ఓలు ఇంటింటికి పోయే స్థాయిలో ఓటరు ఎన్యుమరేషన్ (వనిబీఎవతీజీబితినీని) కార్యక్రమం నిర్వహిస్తున్నారు. చైర్మన్ గారు ఖ.గా. నెంబర్ 163 ని కూడా పరిశీలించారు.చైర్మన్ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఈనెల 25 నుండి వచ్చే నెల 24 వరకు ఈ ఎన్యుమరేషన్ నిర్వహించబడుతున్నదన్నారు. కార్యక్రమంలో బి.ఎల్.ఓలు మరియు సూపర్వైజర్లు ఇంటింటికి వెళ్లి ఓటరు ఎన్యుమరేషన్ ఫార్మ్స్ అందజేసి, ఫార్మ్‌లలో పూర్తి వివరాలు నమోదు చేయించి అవసరమైన డాక్యుమెంట్లు జత చేయవలసినట్లు చెప్పారు. 2022లో నిర్వహించిన సవరణ ప్రక్రియ ఆధారంగా మ్యాపింగ్ చేయలేదని వచ్చిన వారి వివరాల్ని కూడా నమోదు చేస్తున్నామన్నారు. ఎన్నికల సంఘం సూచనల మేరకు ప్రతి వ్యక్తి తమ నిజమైన నివాస స్థలంలోనే ఓటరు నమోదు చేసుకోవచ్చును అని చైర్మన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న : బి.ఎల్.ఓ ఉ. అనిల్ కుమార్, 8వ వార్డ్ కౌన్సిల్ సలహాదారు ఎం.డీ. మజార్ మొయినుద్దీన్, కూన్ రెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో ఘనంగా హెలెన్ కెల్లర్ జయంతి వేడుకలు

**రామన్నపేట, జూన్ 27 (జనంసాక్షి):**

హెలెన్ కెల్లర్ స్ఫూర్తితో దివ్యాంగులు తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ అన్నారు. రామన్నపేట మండల కేంద్రంలో ఎన్ పి ఆర్ డి మండలం కమిటీ ఆధ్వర్యంలో హెలెన్ కెల్లర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వనం ఉపేందర్ మాట్లాడుతూ వికలాంగుల ఉద్యమాల సారధి, సంఘసంస్కర్త రచయిత, విద్యావేత అని కొనియాడారు. ఆమె చిన్నతనంలోనే అనారోగ్యం వల్ల చూపు, వినికిడి కోల్పోయినప్పటికీ పట్టుదలతో చదివి 1904 సంవత్సరంలో రాడ్కిఫ్ కాలేజీ ఆఫ్ హార్వర్డ్ యూనివర్సిటీ నుండి డిగ్రీ పట్టా పొందారు. ఆ రోజులలో ప్రపంచవ్యాప్తంగా వందలాది వ్యాసాలు,14పుస్తకాలు రాసిఅనేక ప్రసంగాలు చేసినారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు తమ హక్కుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పైన పోరాటాలు నిర్వహించాలని, వారిలాగా భయపడకుండా నిర్భయంగా జీవించి తమ కొరకు తామే కాకుండా ఇతరుల కొరకు పని చేయడం నేర్చుకోవాలని వారి స్ఫూర్తి తీసుకొని వికలాంగులు జీవించాలని అన్నారు. కొత్తగా పెన్షన్లకు దరఖాస్తు పెట్టుకున్న వారికి అందరికీ మంజూరు చేయాలని, పాతవారికి పెన్షన్లు పెంచాలని కోరారు. వృద్ధులు, వికలాంగులు, వితంతుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయాలని, మాటలతో కాక చేతలతో ఆచరణలో పనిని అమలు చేసి వారికి ఉపయోగపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి మండల ఉపాధ్యక్షులు నాగు నరసింహ, సహాయ కార్యదర్శి పున్న శ్రీధర్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్, నరసింహ, మచ్చగిరి, అంజయ్య, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.




## సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు ప్రజలందరూ సహకరించాలి : కొండ హరీష్ గౌడ్





హుజూర్ నగర్, (జనంసాక్షి):

సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు ప్రజలందరూ సహకరించాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్ అన్నారు. శనివారం హుజూర్ నగర్ పట్టణంలోని 232 పోలింగ్ బూత్ బి ఎల్ ఓ తో కలిసి ఇంటింటికి తిరిగి ఓటర్ల సమగ్ర సవరణ సర్వేలో పాల్గొని ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలను అంద జేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ అనే ప్రక్రియ దేశవ్యాప్తంగా జరుగుతుందని దీని ద్వారా ఓటరు జాబితా ప్రక్షాళన జరుగుతుందని అందులో ఉన్నటువంటి చనిపోయిన, రెండు ఓట్లు ఉన్నటువంటి వాళ్ళవి తీసివేసి పూర్తి పాం దర్శకంగా ఓటర్ల జాబితాను తయారు చేయడమే ఈ సర్ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. ఓటర్లు ఎవరు కూడా గందరగోళానికి గురి కావద్దని అలాగే ఈ ప్రక్రియలో ఓటర్లలందరూ కూడా పూర్తిస్థాయిలో పాల్గొని మీ ఇంటి వద్దకు వచ్చినటువంటి బిఎల్ఓ కు సహకరించి వారు అడిగిన పత్రాలను అందించి ఓటుని పదిలం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి తాళ్ల నరేందర్ రెడ్డి, ఐల సిసింద్రి, ఓటర్లు కొమ్మగాని వెంకటేశ్వర్లు, పరిమిశెట్టి మంగమ్మ,కవిత, లింగం విజయలక్ష్మి, ఉదారి నాగమణి, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ గా అనిత

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ గా అనిత శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటి వరకు విధులు నిర్వహించిన లక్ష్మణ్ నాయక్ ఆసిఫాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్లగా, జనగాం నుండి ఆమె సూర్యాపేట జిల్లాకు వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ

**సంస్థాన్ నారాయణపురం. జూన్ 27. ( జనం సాక్షి):**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల లోని కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు వార్డు మెంబర్లు బాలగోని మల్లేష్( ధరణి), గణం శివకుమార్, నోట్ బుక్స్, కంపాస్ బాక్స్ లు, పంపిణీ చేయగా, బి ఆర్ ఎస్ యువజన నాయకులు గూడూరు రాజశేఖర్ రెడ్డి హ్యాండ్ రైటింగ్ నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని, తల్లిదండ్రులకు, ఊరికి గురువులకు మంచి పేరు తీసుకురావాలని, అన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలని, ప్రవేటు పాఠశాలల్లోకి వెళ్ళొద్దని అన్నారు. మన ఊరి పాఠశాలను అభివృద్ధి చేయడం కోసం యువకులు,రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు, ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెరుకుపల్లి బీరయ్య, ఉపసర్పంచ్ రాచకొండ సాలమ్మ, పంచాయతీ సెక్రెటరీ గంగారం, సిపిఎం పార్టీ నాయకులు, కొమ్ము మల్లేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాచకొండ జంగయ్య, మాజీ వార్డ్ నెంబర్ బాలగొని మల్లేష్, నీళ్ల గణేష్, గణం సత్తయ్య, ప్రధానోపాధ్యాయులు, టీచర్స్, అంగన్వాడీ టీచర్ వసంత, విద్యార్థిని విద్యార్థులు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## హాలియా ఆర్టీసీ బస్టాండ్‌లో 15 లక్షల విలువైన ఆధునిక ప్రజా శౌచాలయానికి భూమిపూజ

**హాలియా, జనం సాక్షి జూన్ 27:**

హాలియా ఆర్టీసీ బస్టాండ్ పరిధిలో నిర్మించబడనున్న అత్యాధునిక ప్రజా శౌచాలయానికి గౌరవ హాలియా మున్సిపల్ చైర్మన్ శ్రీ చింతల చంద్రారెడ్డి గారు శంకుస్థాపన (భూమిపూజ) నిర్వర్తించారు. ఈ టాయిలెట్ స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 నిధుల నుంచి రూ.15,00,000 నిర్మాణ ఖర్చుతో రూపొందించబడుతుంది. మహిళలు, పురుషులు మరియు దివ్యాంగుల కోసం ప్రత్యేక సౌకర్యాలు, ఆధునిక సోయింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేయబడతాయని చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. రవీందర్ రెడ్డి, 2వ వార్డు సలహాదారు నకిరేకంటి సైదులు, 5వ వార్డు సలహాదారు చిట్టిపోలు కరుణసాగర్, 6వ వార్డు బొంగరాల యేసు రాజు, ఇతర వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## అర్హత ఉన్న ప్రతి ఒక్క ఓటరు పేరు తొలిగిపోకుండా చూసుకోండి

### బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకురాలు గాదె కవిత నరేందర్ రెడ్డి

**యాదాద్రి, కరస్పాండెంట్ జూన్ 27 (జనం సాక్షి)**




ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా బి ఎల్ ఓ లతో సమన్వయం చేసుకుంటూ ఓటర్ల వివరాల నమోదు, సవరణ, ధృవీకరణ కార్యక్రమాలను సమర్థవంతంగా చేపట్టాలని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకురాలు గాదె కవిత నరేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గాదె కవిత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే మూలాధారమని అర్హత ఉన్న ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అర్హత ఉన్న ఓటరు పేరు తొలగిపోకుండా చూసుకోవాలని కోరారు. ఓటర్లు ఒకటి రెండు సార్లు పరిశీలించి ఓటరు సమగ్ర సవరణ ఫారం పూర్తి చేసి బి ఎల్ ఓ లకి అందజేయాలని అన్నారు.

## పారదర్శకంగా(సర్) ఓటరు జాబితా సవరణ



**తుర్కపల్లి,జూన్27 , (జనంసాక్షి):** రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న(సర్) ఓటరు జాబితా సవరణ తుర్కపల్లి మండలంలో పారదర్శకంగా కొనసాగుతుందని బి ఎల్ ఏ ల సూపర్వైజర్ దేవరుప్పుల ఐలయ్య అన్నారు.మండలంలో 61 నుంచి 70 వ బూతు వరకు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తనను కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఎ లకు సూపర్ వైజర్ గా నియమించడం జరిగిందని,అందులో భాగంగా తుర్కపల్లి, దత్తాయపల్లి, ముల్కపల్లి మూడు గ్రామాల్లో సర్ ప్రక్రియ లో పాల్గొనడం జరిగిందని ఆయన తెలిపారు.ఎలాంటి అవకతవకలకు తావులేకుండా ఓటర్ వేరిఫికేషన్ జరుగుతుందని, సంబంధిత అధికారులు, బిఎల్ఎలు,బి ఎల్ఓలు అర్హుల పేర్లను చేర్చడం, అనర్హుల పేర్లను తొలగించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ లు సోమల్ల వెంకటేష్,జేరిపోతుల కరుణాకర్, బూలీ వీరన్న, ఉప సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్,బి ఎల్ ఏ,గొప్ప కొండల్ రెడ్డి, ద్యానబోయిన ప్రవీణ్,బొల్లారం జగదీష్,పాముల రాజు,రాసాల జీవన్ యాదవ్,బి ఎల్ ఓలు బాగ్య,రాణి,పుట్ట సునీత,తునికి సులోచన, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సర్ విజయవంతానికి బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేయాలి: బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి

**భద్రాచలం జూన్ 27 (జనంసాక్షి)**

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భద్రాచలంలో అత్యవసర సమావేశం శనివారం బీజేపీ నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం సర్ కార్యక్రమాన్ని బూత్ స్థాయిలో సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతీ బీజేపీ బూత్ లెవెల్ ఏజెంట్ తన పరిధిలోని ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అర్హులైన ప్రతి ఓటరును నమోదు చేయడం, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బీఎల్ఏలకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు కుంజా ధర్మా, బీజేపీ బీఎల్ఏ ఇంచార్జీ కుంజా సంతోష్, మండల అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, బీజేపీ నాయకులు నిడదవోలు నాగబాబు, ములిశెట్టి రాంమోహన్ రావు, చెల్లుబోయిన వెంకన్న, బోడ సత్యనారాయణ, దేవరపల్లి వెంకటేశ్వర్లు, ఆవుల సుబ్బారావు, పీసీ కేశవ్, జి వెంకటేశ్వర్లు, గురు సాయి, కనసాని శ్రీనివాస్, పద్మావతి, రామాచారి, పాండు రంగాచారి పాల్గొన్నారు.

## బౌండ్ఓవర్ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి రూ.25,000 జరిమానా

### నేరాలకు పాల్పడే నేరస్థులపై కఠిన చర్యలు..

**బూర్గంపహాడ్ జూన్ 27 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన అవుల వెంకటరెడ్డి కి బౌండ్ ఓవర్ నిబంధనలు ఉల్లంఘించినందుకు రూ.25,000 జరిమానా విధించారు. లారీ, జేసీబీ యజమాని అయిన వెంకటరెడ్డి అక్రమ ఇసుక రవాణా కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. అతని చట్టవిరుద్ధ కార్యకలాపాలను దృష్టిలో ఉంచుకుని మే నెల 20 న అతడిని నివారక చర్యల్లో భాగంగా అదుపులోకి తీసుకుని, బూర్గంపహాడ్ మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచి, ఆరు నెలలపాటు సత్ప్రవర్తన పాటించాలని బౌండ్ ఓవర్ చేశారు. అయితే, బౌండ్ ఓవర్ నిబంధనలను ఉల్లంఘిస్తూ జూన్ 5న పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్‌లో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నమోదైన కేసులో ఏ-2 నిందితుడిగా ఉన్నాడు. దీంతో బౌండ్ ఓవర్ నిబంధనలను ఉల్లంఘించినందుకు అతనికి రూ.25,000 జరిమానా విధించారు. బౌండ్ ఓవర్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే నేరస్థులపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు.



## దాతల సహకారంతో విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ

### దాతలను అభినందించిన హెచ్ఎం సోమయ్య గౌడ్

**నూతనకల్ జూన్ 27(జనంసాక్షి)**

మండల పరిధిలోని తాళ్ల సింగారం ఉన్నత పాఠశాలలో దాతల సహకారంతో శనివారం సైకిళ్ళ పంపిణీ చేశారు.పాఠశాలకు చెందిన వెంకన్న గణిత ఉపాధ్యాయుడు వారి మిత్రుల సహకారంతో రూ 24000 విలువ గలిగిన నాలుగు సైకిళ్లు యడవెల్లి గ్రామానికి చెందిన విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. పాఠశాలకు వచ్చే విద్యార్థుల సమస్యను గుర్తించి మిత్రుల సహకారంతో విద్యార్థుల సమస్యను తీర్చిన ఉపాధ్యాయుడు వెంకన్న వారి మిత్రులను పాఠశాల ప్రధానో పాధ్యాయుడు సోమయ్య గౌడ్, విద్యార్థుల తల్లిదండ్రులు వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యం మత్తే ప్రమాదానికి కారణం



**కోదాడ,( జనం సాక్షి):** కోదాడ పట్టణంలోని శ్రీరంగాపురం సమీపంలో జాతీయ రహదారి 65 పై ఇద్దరు వలస కూలీలు మృతి చెందిన ఘటనలో మద్యం మత్తే కారణమని పోలీసులు దర్యాప్తులో నిర్ధారించారు. ఈ విషయాన్ని సీఐ శివశంకర్ వెల్లడించారు. మృతులు బీహార్‌కు చెందిన రాజేష్, శివాజీగా గుర్తించారు. వీరు కోదాడలోని ఓ రైస్‌మిల్లులో హమాలీలుగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. మద్యం సేవించిన అనంతరం ద్విచక్ర వాహనంపై అధిక వేగంతో వెళ్తుండగా అదుపుతప్పి రహదారి పక్కనున్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. తొలుత అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా, సీసీటీవీ దృశ్యాలు, ఇతర ఆధారాల పరిశీలనలో ఇది ప్రమాదవశాత్తు జరిగిన మృతిగా తేలిందని సీఐ తెలిపారు.

## రైతు భరోసా దరఖాస్తులు స్వీకరిస్తున్న ఏవో సైదా నాయక్



**నూతనకల్..జూన్ 27 (జనంసాక్షి)** జూన్ 15 వరకు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకం పొందిన మండలంలోని రైతులు జూలై 5 లోపు రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సైదా నాయక్ కోరారు శనివారం మండల కేంద్రంలో రైతు భరోసా పథకానికి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు అర్హత కలిగిన రైతులు దరఖాస్తు తో పాటు పట్టాదారు పాసుపుస్తకం ఆధార్ కార్డు బ్యాంకు అకౌంట్ పుస్తకం జిరాక్స్ కాపీలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు అర్హులైన రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# రామన్నపేటలో అంబుజా సిమెంట్ కంపెనీ ఏర్పాటు రద్దు

### ఈనెల 29న విజయోత్సవ సభ-సబ్బండ వర్గాలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలి



**రామన్నపేట, జూన్ 27 (జనంసాక్షి):** ఈనెల 29న మండల కేంద్రంలోని రహదారి బంగ్లా ఆవరణలో పర్యావరణ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో అంబుజా సిమెంట్ కంపెనీ ఏర్పాటు రద్దును పురస్కరించుకొని విజయోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు వేదిక కన్వీనర్ జల్లెల పెంటయ్య, కో కన్వీనర్ మహమ్మద్ రెహాన్ సభ్యులు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని రహదారి బంగ్లాలో వేదిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామన్నపేట లో పర్యావరణానికి, ప్రజలకు హాని కలిగించే ప్రతిపాదిత అంబుజా సిమెంట్ కంపెనీ ఏర్పాటు చెయ్యడం లేదంటూ ఆ ప్రతిపాదనను విరమించుకున్నామని కంపెనీ వర్గాలు ప్రకటించడం ప్రజల పోరాట విజయం అని వారన్నారు. సిమెంట్ కంపెనీ రద్దు కావాలని, మా ప్రాంతంలో ఏర్పాటును అంగీకరించమని మండల వ్యాప్తంగా అశేషమైన ప్రజానికం, అఖిలపక్షాలు, వివిధ వృత్తిదారులు, విద్య, యువజన, స్వచ్ఛంద సేవ సంస్థలు, విశ్రాంత ఉద్యోగులు సబ్బండ వర్గాలు ఉద్యమించి తిప్పి కొట్టాయని వారన్నారు. ఈ ఉద్యమ స్ఫూర్తిని మననం చేసుకోవడం కోసం, ప్రజలను అఖిలపక్షాలను అభినందించడంతోపాటు విజయోత్సవ సభ నిర్వహిస్తున్నామని, సబ్బండ వర్గాలు తరలివచ్చి విజయోత్సవ సభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ విజయోత్సవ సభకు ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, వివిధ పార్టీల నాయకులు హాజరుకానున్నారని వారు తెలిపారు. ఈ సమావేశంలో సభ్యులు ఊట్కూరు నరసింహ, ఎండి జమీరోద్దీన్, కందుల హనుమంతు, ఫజల్ బేగ్, నోముల చిరంజీవి, రాజు, బత్తుల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పలకల పంపిణీ

నూతనకల్,జూన్ 27 (జనంసాక్షి)

మండల పరిధిలోని ఎర్రపహాడ్ ప్రాథమిక పాఠశాలలోని ప్రీ ప్రైమరీ ఒకటవ తరగతి విద్యార్థులకు నూతనకల్ మాజీ సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం పలకల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ ఫౌండేషన్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ మాట్లాడారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కళావతి ఉపాధ్యాయులు మాధవి జ్యోతి ఫౌండేషన్ సభ్యులు విద్యార్థులు ఉన్నారు.



# భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసి అర్చన

## స్వామి వారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యే తెల్లం



**భద్రాచలం జూన్ 27 (జనంసాక్షి)**
భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి శనివారం ఆర్జిత సేవలో భాగంగా స్వర్ణ తులసి అర్చన నిర్వహించారు. ఈ సేవలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేన అర్చన, పుణ్యాహవచనం, కంకణధారణ, జీలకరబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు. అదేవిధంగా స్వామి వారిని జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆర్ఎం స్వామి దొర లేని కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



**కామేపల్లి,జూన్ 27 (జనంసాక్షి):**
కామేపల్లి మండల పరిధిలోని కెప్టెన్ బంజార గ్రామ నివాసిజిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అరెయం రవి దొర వారి తాత గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అరెమ్ స్వామి దొర ఇటీవల అనారోగ్యంతో తన స్వగ్రామమైన కామేపల్లి మండలం కెప్టెన్ బంజారా గ్రామం లో మరణించిన విషాద వార్త తెలుసుకున్న ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య వారి సతీమణి కోరం లక్ష్మి తో పాటు తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి వారి నివాసం కెప్టన్ బంజార కు చేరుకుని,స్వామి దొర పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనో ధైర్యం కల్పిస్తూ ఎప్పటికీ మీకు నేను అండగా ఉంటానని వారు చెప్పారు. గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆర్ఎం స్వామి దొర లేని లోటు కాంగ్రెస్ పార్టీకి తీరని నష్టమని ఇలాంటి వ్యక్తి లేకపోవడం వలన ప్రజలకు కార్యకర్తలకు అభిమానులకు దుఃఖాన్ని కలిగించిందని వారి ఆశయ సాధనాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లి వారి మార్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి వారి పేరుని చిరస్థాయిగా నిలిపేందుకు కృషి చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి షేక్ పతే మహమ్మద్.గింజల నర్సిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు. కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు. ,గ్రామ సర్పంచ్ అరెమ్ అచ్చమ్మ,తోటకూరి శివయ్య,మద్దినేని రమేష్.మాజీ ఎంపిటిసి రాంరెడ్డి జగన్నాథ్ రెడ్డి. బొడ్డు లక్ష్మీనారాయణ.సుమన్.గ్రామ శాఖ ఎస్కే కాసిం,చిన్ని కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా జరగాలి: ఎమ్మెల్యే పాయం



**బూర్గంపహాడ్ జూన్ 27 (జనంసాక్షి)**
ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా జరగాలని, ప్రజలకు ఈ సర్వే ప్రక్రియ అందుబాటులో ఉండేలా అధికారులు చూడాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల పరిధిలోని సారపాక సుందరయ్యనగర్లో జరిగిన సర్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఓటర్లకు ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజలు తమ ఓటరు వివరాలు పరిశీలించి అవసరమైన సవరణలు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ఎంతో కీలకమని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షణే ప్రజాస్వామ్యానికి బలమైన పునాదిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కేఆర్ కె ప్రసాద్, బీఎల్వోలు, కాంగ్రెస్ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, కాంగ్రెస్ నాయకులు భజన ప్రసాద్, ఇంగువ రమేష్, వారాల వేణు, పూలపెల్లి సుధాకర్రెడ్డి, ఎడమకంటి సుధాకర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పారిశుధ్య కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలి - డీఎల్పీవో సుధీర్

**బూర్గంపహాడ్ జూన్ 27 (జనంసాక్షి)**
పంచాయతీలో పారిశుధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని డీఎల్పీవో సుధీర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని తాళ్లగొమ్మూరు పంచాయతీ కార్యాలయాన్ని డీఎల్పీవో సుధీర్ ఎంపీవో మద్ది రామకృష్ణతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పంచాయతీ కార్యాలయంలో రికార్డుల నిర్వహణ, పారిశుధ్య కార్యక్రమాల అమలుతీరును పరిశీలించారు. పంచాయతీ పరిధిలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుమ్మడి కృష్ణవేణి, కార్యదర్శి సరోజ, సిబ్బంది పాల్గొన్నారు.

## చింతకానిలోని కిసాన్ మేళను విజయవంతం చేయండి



**కల్లూరు జూన్ 27(జనం సాక్షి)**
కల్లూరు మండలంలోని రైతు సోదరులు ఆది, సోమవారం చింతకాని మండలంలోని మత్కేపల్లి క్రాస్ రోడ్ లో జరుగుతున్న కిసాన్ మేళాలో పాల్గొని విజయవంతం చేయాలని మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ మాదాబత్తుల రూప కోరారు. కల్లూరు మండలం నుంచి28 29, తేదీలలో జరిగే సభలకు ముగ్గువెంకటాపురం నుంచి పేరువంచ, కొర్లగూడెం, మిాదుగా కల్లూరు బత్తులపల్లి నుండి కప్పలబందం, లక్ష్మీపురం కల్లూరు పడమర లోకవరం నుండి పుల్లయ్య బంజార, కల్లూరు వరకు చేరుకొని కిసాన్ మేళాకు సభకు తరలి వెళ్లేందుకు మూడు బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెండు రోజులు దాదాపుగా 160 స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ స్టాల్స్ లో నూతన పద్ధతులు, నూతన పరికరాలు గురించి అక్కడ వివరించడం జరుగుతుంది అలాగే శాస్త్రవేత్తలతో ముఖాముఖి చర్చలు ఏర్పాటు చేయడం జరిగింది. కావున రైతులందరూ కిసాన్ మేళాలో పాల్గొనగలరు. అలాగే 30వ తారీకు రైతు భరోసా నిధులు రైతులు ఖాతాలోకి జమ చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రులు విచ్చేయనున్నారు 30వ తేదీన జరిగే రైతు ఆశీర్వాద బహిరంగ సభకు ప్రతి గ్రామపంచాయతీ నుంచి ఒక బస్సు ఏర్పాటు చేయడం జరిగింది. రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## కూనంనేని అక్రమ అరెస్టుకు ఖండించిన రావులపల్లి రవికుమార్



**భద్రాచలం జూన్ 27 (జనంసాక్షి):**
సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అక్రమ అరెస్టును సిపిఐ రాష్ట్ర నాయకులు రావులపల్లి రవికుమార్ ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న కూనంనేని పోలీసులు అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయనన్నారు. ప్రజల తరపున పోరాడుతున్న ప్రజా ప్రతినిధులను నిర్బంధించడం ద్వారా ప్రజల గొంతును అణిచివేయాలని ప్రభుత్వం ప్రయత్నించడం తగదన్నారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర నాయకులు రావులపల్లి రవికుమార్ చేసిన ఖండనకు భద్రాచలం పట్టణ సమితి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు కంభం మెట్టు శ్రీనివాస్ తెలిపారు.ప్రజాస్వామ్య హక్కులను గౌరవిస్తూ కూనంనేని సాంబశివరావును వెంటనే విడుదల చేయాలని, ప్రజా సమస్యలపై పోరాడుతున్న నాయకులపై అక్రమ అరెస్టులు, నిర్బంధ చర్యలను ప్రభుత్వం తక్షణమే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడేలా ప్రభుత్వం వ్యవహరించాలని కోరారు.

## వీబీజీ రామోజీ స్కీమ్ కు వ్యతిరేకంగా కార్మికులు నిరసన తెలపాలి




**బూర్గంపహాడ్ జూన్ 27 (జనంసాక్షి)**
వీబీజీ రామోజీ స్కీమ్ కు వ్యతిరేకంగా ఉపాధి హామీ కార్మికులు జూలై 1న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం పిలుపుమేరకు పంచాయతీ కార్యాలయాల వద్ద నిరసన తెలపాలని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం సారపాకలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ పేదలకు కనీసం జీవన భద్రత లేకుండా చేస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం 125 రోజుల పని పెంచుతున్నామని గొప్పగా ప్రచారం చేస్తున్నా ఉపాధి కార్మికులకు ఆ మేరకు పనులు కల్పించడంలేదని, కార్మికుల హక్కులను కాలరాస్తుందని మండిపడ్డారు. ప్రస్తుతం తీసుకువచ్చే వీబీజీ రామోజీ స్కీంతో ఉపాధి కార్మికులకు నష్టం కలుగుతుందని...మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టంగా ఉంచాలని డిమాండ్ చేశారు. ప్రతి పంచాయతీ కార్యాలయం వద్ద జూలై 1న ఉపాధి కార్మికులు తమ నిరసన తెలపాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ ఐటీసీ బీపీఎల్ జనరల్ సెక్రటరీ ఎస్ కె.పాషా, రైతుసంఘం మండల కార్యదర్శి కందుకూరి నాగేశ్వరరావు, సీఐటీయూ నాయకులు బత్తుల గోపాలరావు, మర్రి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముద్ద చర్మవ్యాధిపై అప్రమత్తత అవసరం

## పశు వైద్యాధికారి డాక్టర్ అనంతు హరీష్

**ఖమ్మం రూరల్, జూన్ 27:(జనంసాక్షి)**
ముద్ద చర్మవ్యాధి (లంపీ స్కిన్ డిసీజ్) పట్ల పశు పాలకులు అప్రమత్తంగా ఉండి, తమ పశువులకు తప్పనిసరిగా నివారణ టీకాలు వేయించాలని పశు వైద్యాధికారి (విఏఎస్) డాక్టర్ అనంతు హరీష్ సూచించారు. శనివారం ఖమ్మం రూరల్ మండలంలోని జాన్‌బాద్ తండాలో నిర్వహించిన ముద్ద చర్మవ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బీమా తోలుత ప్రారంభించారు. అనంతరం డాక్టర్ అనంతు హరీష్ మాట్లాడుతూ ముద్ద చర్మవ్యాధి సోకిన పశువుల్లో జ్వరం, శరీరంపై గడ్డలు, పాల ఉత్పత్తి తగ్గడం వంటి లక్షణాలు కనిపించే అవకాశముందని తెలిపారు. వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు ప్రతి పశువుకు టీకాలు వేయించడం అత్యంత ప్రభావవంతమైన నివారణ చర్య అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని 156 తెల్ల పశువులకు (ఆవులు, ఎద్దులు) ముద్ద చర్మవ్యాధి నివారణ టీకాలు వేశారు. రైతులు తమ పశువుల్లో ఏవైనా అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప పశు వైద్యాధికారులను సంప్రదించాలని అన్నారు.




ఈ కార్యక్రమంలో ఆరెంపుల జూనియర్ పశు వైద్యాధికారి (జేవివో ) దోతుల చక్రవర్తి, పశు వైద్య సిబ్బంది రామారావు, సందీప్, శీను, వెంకటేశ్వర్లు,అలీ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డుపై పశువులు కట్టివేసిన యజమానికి జరిమానా

**ఖమ్మం రూరల్,జూన్ 27(జనంసాక్షి)**



ఖమ్మం రూరల్ మండలంలోని ఎం. వెంకటాయపాలెం గ్రామంలో ప్రజలకు ఇబ్బందులు కలిగేలా రహదారిపై పశువులను కట్టివేసిన పశువుల యజమానికి గ్రామ పంచాయతీ కార్యదర్శి కే.కిషోర్ కుమార్ శనివారం వెయ్యి రూపాయలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లపై పశువులను కట్టివేయడం వలన వాహనాల రాకపోకలకు అంతరాయం కలగడంతో పాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఇలాంటి చర్యలు గ్రామంలో ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా అప్రమత్తం కావాలని పేర్కొన్నారు.అదేవిధంగా గ్రామం లోని పరిసరాలు పరిశుభ్రంగా,సురక్షితంగా ఉంచేందుకు గ్రామస్థులందరూ పంచాయతీ నిబంధనలను పాటించాలని, రహదారులపై పశువులను కట్టివేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై జరిమానాలతో పాటు చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని స్పష్టం చేశారు.పంచాయతీ సిబ్బందికి గ్రామస్తులందరూ సహకరించి అభివృద్ధి లో భాగస్వాములు కావాలన్నారు.




# నా మీదనే మీరు కలెక్టర్ ని కలుస్తారా

**○ కక్ష సాధింపులు చేస్తున్న ఎస్సీ డీడీ శ్రీలత పై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి - ఐ ఎఫ్ టి యు**

**బూర్గంపహాడ్ జూన్ 27 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోషల్ వెల్ఫేర్ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ వర్కర్స్ పై నా మీదనే మీరు కలెక్టర్ ని కలుస్తారా ... అని కక్ష సాధింపులకు పాల్పడుతున్న జిల్లా ఎస్సీ డీడీ శ్రీలత పై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ బూర్గంపహాడ్ మండలం సారపాకలో జరిగిన ధర్నాలో జిల్లాలో పోస్ట్ మెట్రిక్ హాస్టల్ వర్కర్స్ కు 16 నెలలుగా వేతనాలు రాకపోవడంతో సోమవారం గ్రీవెన్స్ లో కలెక్టర్ ని కలిసిన తర్వాత ఎస్సీ డిడి శ్రీలత వర్కర్స్ ని రూమ్ కి పిలిపించుకొని నా మీదనే మీరు కలెక్టర్ ని కలుస్తారా అంటూ.. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా వ్యక్తిగత దరఖాస్తులు రాపించుకొనే పేరుతో నిబంధనలకు విరుద్ధంగా కొంతమందిని ట్రాన్స్ఫర్ చేస్తూ నోటిమాట ద్వారా చెప్పిందని, ఈ చర్యలు తక్షణమే మానుకోవాలని ఆయన అన్నారు. అలాగే ఈ మా ఆదేశాల మేరకు కొంతమంది వర్కర్స్ తో ఇటికలు మోపించడం లాంటి పనులు చేయిస్తూ డ్యూటీలకు సంబంధం లేని పనులు చేపిస్తున్నారని తక్షణమే జిల్లా కలెక్టర్ ఈ విషయంలో జోక్యం చేసుకొని కార్మికులపై కక్ష సాధింపు చర్యలు చేస్తున్న ఎస్సీ బీడీ శ్రీలత పై ఎంక్వయిరీ చేపించి చర్యలు తీసుకోవాలని, దీనిలో మరో పాత్ర పోషిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని లేనియెడల జిల్లా వ్యాప్తంగా కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు బూర్గంపహాడ్ ఏరియా అధ్యక్షుడు వైయస్ రెడ్డి, బట్టు రవి, లక్ష్మణ్, శ్రీను, నరసింహారావు, గంగడు, అలివేలు, భద్రమ్మ, వెంకట్ నర్సమ్మ, అనంతలక్ష్మి, మడకం నీలమ్మ, ఆదిలక్ష్మి, మర్మ లక్ష్మీ, సావిత్రి, తిరుపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోంది

## పొంగులేటి సుధాకర్ రెడ్డి

**ఖమ్మం, జూన్ 27 (జనంసాక్షి):**
తెలంగాణలో జరుగుతున్న ఓటరు జాబితాల సవరణ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విమర్శలు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనవని బీజేపీ జాతీయ సహ ఇన్‌చార్జి డా. పొంగులేటి సుధాకర్ రెడ్డి ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఎన్నికల వ్యవస్థను మరింత పారదర్శకంగా, విశ్వసనీయంగా మార్చేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో పలు సంస్కరణలు అమలవుతున్నాయని ఆయన తెలిపారు. ఓటరు జాబితాల్లోని లోపాలను సరిచేయడం, నకిలీ లేదా అర్హతలేని నమోదులను తొలగించడం, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే ఎన్నికల సంఘం లక్ష్యమని వివరించారు. ఈ ప్రక్రియను రాజకీయ రంగు పులమడం ప్రజల్లో అనవసర అపోహలు సృష్టించే ప్రయత్నమని విమర్శించారు. తెలంగాణలో ప్రజలకు ఇచ్చిన అనేక హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు. రైతులు, యువత, నిరుద్యోగులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే బీజేపీతో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై నిరాధార ఆరోపణలు చేస్తోందని అన్నారు. ప్రజలు ఇప్పుడు రాజకీయ నాటకాలను కాకుండా పారదర్శక పాలన, అభివృద్ధిని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ రాజ్యాంగబద్ధ సంస్థలను గౌరవిస్తుందని, స్వతంత్రంగా పనిచేసే భారత ఎన్నికల సంఘానికి పూర్తి మద్దతు ఇస్తుందని డా. పొంగులేటి సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం చట్టబద్ధంగా నిర్వహిస్తున్న విధులను బీజేపీ సమర్థిస్తుందని, అసత్య ప్రచారాలను ప్రజలు తిరస్కరిస్తారనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.



# జులై 1 నుంచి మున్సిపాలిటీ కార్మికుల నిరవధిక సమ్మె సబ్ కలెక్టర్కు వినతిపత్రం అందజేత

**కల్లూరు జూన్ 27(జనంసాక్షి)**
జులై 1 నుంచి మున్సిపాలిటీ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్నట్లు శనివారం కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు వినతిపత్రం అందించారు. గత తొమ్మిది నెలలుగా వేతనాలు అందక మున్సిపాలిటీ కార్మికులు ఇబ్బందులు పడుతున్నామని కుటుంబ భారం మోయలేని విధంగా ఉందని నిత్యవసరాలు తోపాటు పిల్లల చదువులు నెలవారీ ఖర్చులు భరించలేక నానా బాధలు పడుతున్నామని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గతంలో వేతనాలు ఇస్తామంటూ నిరువదిక సమ్మెను అధికారులు ప్రతినిధులు విరమింప చేశారని పేర్కొన్నారు. గత 14 నెలలుగా మున్సిపాలిటీ ఏర్పాటు నుంచి ఇదే విధంగా కొనసాగిస్తూ వాయిదా వేస్తున్నారని నాలుగు నెలలు మాత్రమే ఇచ్చారని ,మా జీవనం ముందుకు సాగటం కష్టంగా ఉందని వారు సబ్ కలెక్టర్ ముందు వాపోయారు .ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, మున్సిపాలిటీ జిల్లా ఉపాధ్యక్షులు ఓడల కృష్ణమూర్తి కార్యదర్శి వజేర్మియా, మణిరాజ్ చింతపల్లి శ్రీను, నల్లగట్ల చిన్న తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంఎల్ఏ సీనియర్ నాయకులు వంగా సుబ్బారావు మృతి బౌతిక కాయానికి నివాళులు అర్పించిన సండ్ర

**పెనుబల్లి, జూన్ 27(జనంసాక్షి)**





ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం వంగా ముత్యాల బంజర్ వాస్తవ్యులు మాజీ శాసనసభ్యులు సీనియర్ మోస్ట్ నాయకులు వంగా సుబ్బారావు శనివారం ఆయన నివాస గృహంలో మృతి చెందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాం లో ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు గా తనవంతు ప్రజలకు సేవ చేసిన వ్యక్తి గా ఆయన మంచి గుర్తింపు తెచ్చుకున్నారు, సత్తుపల్లి మాజీ సీనియర్ శాసన సభ్యులు సండ్రవెంకట వీరయ్య ఆయన భాతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు, ఆయన మృతిపట్ల వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. వారితో పాటు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, మందడపుఅశోక్, షేక్ గౌస్, తావు నాయక్, వంగా చిన్నపండు, బాబు రావు,కొత్తపల్లి సుధాకర్, రవి, చంటి మరకాల, తదితరులు పాల్గొన్నారు.

# డీ-అడిక్షన్ కేంద్రాలకు క్యారామ్ బోర్డు పంపిణీ చేసిన టౌన్ ఏసీపీ

**ఖమ్మం కార్పొరేషన్ జూన్ 27 (జనం సాక్షి)**
గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసైన వారికి కౌన్సెలింగ్‌తో పాటు ఇండోర్ క్రీడలు ఎంతో అవసరమని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు.గంజాయి వంటి మత్తు పదార్దాలకు అలవాటు పడి ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ లో వున్న డీ-అడిక్షన్/ పునరావాస కేంద్రంలో కౌన్సిలింగ్ పొందుతున్న బాధితులకు మానసిక ఉల్లాసం కోసం ప్రభుత్వం అందజేసిన క్యారామ్ బోర్డును పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు టౌన్ ఏసీపీ చేతుల మీదుగా పంపిణీ చేశారు.మాదక ద్రవ్యాల నియంత్రణ, బాధితుల పునరావాసం కోసం రాష్ట్ర ప్రభుత్వం డీ-అడిక్షన్ కేంద్రాలకు క్యారామ్ బోర్డులు, ఇండోర్ గేమ్స్‌ను పంపిణీ చేస్తున్నాయని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో సిసిఆర్బీ ఏసీపీ సాంబరాజు,ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, వైద్యులు, కౌన్సిలింగ్ బృందం పాల్గొన్నారు.




# బడిలోనే బాల్యపు జ్ఞాపకాలు

**కోదాడ( జనంసాక్షి):**
జీవితంలో బాల్యం గొప్పది. బడిలోనే బాల్యపు జ్ఞాపకాలు.వాటిని పిల్లలకు మిగల్చండి. కోట్ల రూపాయలు సంపాదించిన వెళ్లిపోయిన బాల్యం మళ్ళీ రాదు. నాటి బడులలో చదువుఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా ఉండేది. వారిలో గొప్ప స్నేహ వలయం ఏర్పడేది. దేశ, విదేశాలలో స్థిరపడినప్పటికీ నాటి బడి జ్ఞాపకాలు గుర్తొచ్చినప్పుడల్లా శరీరం పులకించి పోతుంది. తల్లిదండ్రులు తమ పిల్లలకు చదువుతోపాటు బాల్యపు జ్ఞాపకాలు ఉండే విధంగా తమ వంతు కృషి చేయాలి. నేటి బడులలో కార్పొరేట్ విద్యతో బాల్యాన్ని ధ్వంసం చేస్తున్నారు. నిరంతరం చదువుతో బాల్యాన్ని మరిచిపోయే విధంగా చేస్తున్నారు. తల్లిదండ్రులు ఆలోచన చేయాలి. ఒక విద్యార్థి సమాజంలో మంచి పౌరుడిగా ఎదగాలంటే మంచి బాల్యపు జ్ఞాపకాలు ఉండాలి. అలాంటి బడులను ప్రోత్సహించాలి.

# దెందుకూరు గ్రామ పంచాయతీనీ సందర్శించిన అడిషనల్ కలెక్టర్ శ్రీజ

**మధిర, జూన్ 27 (జనంసాక్షి):** రైతు ఆశీర్వాద బహిరంగ సభ సభ సన్నాహక కార్యక్రమం ఈ నెల 30 వ తేదీన చింతకాని మండలంలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ ఏర్పాట్ల పరిశీలన లో భాగంగా అడిషనల్ కలెక్టర్ శ్రీజ దెందుకూరు గ్రామ పంచాయతీ ను శనివారం సందర్శించడం జరిగింది. అధిక సంఖ్యలో రైతన్నలు రైతు సన్నా హక సభకు చేరుకునే విధంగా తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్య క్రమంలో యంపీడివోబీ వెంకటేశ్వర్లు , యం పీ వో ,గ్రామ పంచాయతీ సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు , కోపరేటివ్ సొసైటీ చైర్మన్ కోట వెంకట కృష్ణ , ఏ ఓ సాయి దీక్షిత్ , ఏ ఈ ఓ ప్రవళిక,స్వయం సహాయక గ్రూప్ సభ్యులు, గ్రామస్థులు, పంచాయతీ కార్యదర్శి భాస్కర్ పాల్గొన్నారు.





# పల్స్ పోలియో అవగాహన సదస్సు

**ఎర్రుపాలెం, జూన్ 27 (జనంసాక్షి):**
ఎర్రుపాలెం మండల పరిధిలో బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్,డాక్టర్ అశ్విని ఆధ్వర్యంలో 28 వ తేది ఆదివారం జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమం లో భాగంగా వైద్య అంగన్వాడీ సిబ్బంది తో సన్నాహక సమావేశం శనివారం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా వైద్యాధికారి మాట్లాడుతూ నేడు జరగ బోయే పల్స్ పోలియో కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయాలని 0-5 సవంత్సరాల వయస్సు గల వారందరికి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని నూరు శాతం లక్ష్యంగా కృషి చేయాలని, ఏదైనా కారణంచేత పోలియో చుక్కలు వేయించుకొని వారికి 29,30 వ తేదీలలో గృహ సందర్శన ద్వారా సర్వే నిర్వహించి వారికి వేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ కాంతమ్మ, హెచ్ ఈ ఓ భాస్కరరావు పి హెచ్ ఎన్ పద్మావతి, సూపర్ వైజర్ లతాశ్రీ హెల్త్ అసిస్టెంట్లు శాయి రెడ్డి,సుధాకర్, గాంధీరెడ్డి, అశోక్, వెంకటేశ్వరరెడ్డి, ఎమ్మెల్ హెచ్ పి లు కుమారి, రూపశ్రీ, కళ్యాణి, అంగన్వాడీ సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ముహర్రం ఊరేగింపు

**ఖమ్మం, (జనంసాక్షి) :**
ముహర్రం సందర్భంగా ఖమ్మం శుక్రవారిపేటలో నిర్వహించిన బీబీ ఫాతిమా (దూది పీరమ్మ తల్లి) ఊరేగింపు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ దూదేకుల నూర్బాష్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జనాబ్ షేక్ సయ్యద్ భాష, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ లాల్ జాన్ పాషా పాల్గొన్నారు.
దూది పీరమ్మ తల్లి కార్యక్రమ నిర్వహకులు షేక్ మస్తాన్, షేక్ షరీఫ్, షేక్ అబ్బాస్ అలీ ఏర్పాట్లను సమర్ధవంతంగా నిర్వహించారు. సంఘం రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు షేక్ షకీనాబీ, ఖమ్మం జిల్లా నిర్వహణ కార్యదర్శి షేక్ ఫరీద్ గారు కూడా పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆధ్యాత్మిక వాతావరణంలో సాగిన ఈ ఊరేగింపు మత సామరస్యానికి, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచింది.

## రైతు ఆశీర్వాద భారీ బహిరంగ సభను
# విజయవంతం చేయండి



**మధిర, జూన్ 27 (జనంసాక్షి):** ఈనెల 30వ తేదీన చింతకాని మండలం మత్కేపల్లి గ్రామంలో జరగనున్న రైతు ఆశీర్వాద భారీ బహిరంగ సభకు జయప్రదం చేయాలని మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత పిలుపునిచ్చారు. శనివారం మధిర మున్సిపాలిటీ పరిధిలో 1వ డివిజన్లో కౌన్సిలర్ దోర్నాల శిరీష అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు పాల్గొంటున్న ఈ భారీ బహిరంగ సభకు 1వ డివిజన్ నుంచి అధిక సంఖ్యలో రైతులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు, మహిళా సంఘాల సభ్యులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఒకటో వార్డ్ డివిజన్ అధ్యక్షులు దోర్నాల నాగ మురళి, కాంగ్రెస్ నాయకులు సామినేని రామనాథం, దోర్నాల వెంకట రవి, దోర్నాల మణిబాబు, దోర్నాల శ్రీను, కోట శ్రీను, కొత్తపల్లి రాంబాబు, సాయి, గ్రామ పెద్దలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరులో ఎన్నుమురేషన్ పత్రాల పంపిణీని పరిశీలించిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్



**కల్లూరు జూన్ 27(జనంసాక్షి)** కల్లూరు మండల పరిధి చెన్నూరులో ఎన్యుమురేషన్ పారాల పంపిణీని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని 70, 73, 74 పోలింగ్ బూతుల పరిధిలో బి ఎల్ వో లు ఓటర్లకు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేస్తున్న ఎన్యూమరేషన్ ఫారాల ప్రక్రియను పరిశీలించి ప్రజలతో మాట్లాడారు. పంపిణీ ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత బీఎల్వోలు, సూపర్వైజర్లకు పలు సూచనలు జారీ చేశారు. ప్రతి ఓటర్ కు ఎన్యూమరేషన్ ఫారం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వ వైఖరి




**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 27(జనంసాక్షి )** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక, రాజకీయ విధానాలు దేశ ప్రజల ప్రయోజనాలకు పూర్తిగా విరుద్ధంగా ఉన్నాయని ఖమ్మం డివిజన్ స్థాయి సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణ తరగతుల రెండో రోజు వక్తలు విమర్శించారు. రాజకీయ శిక్షణ తరగతుల్లో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమాన్ని విస్మరించి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయడంతో పాటు ప్రైవేటీకరణను వేగవంతం చేస్తూ దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ సంస్థల చేతుల్లో కేంద్రీకరిస్తోందని విమర్శించారు. నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదలతో సామాన్య ప్రజల జీవనం భారంగా మారిందని, నిరుద్యోగం, పేదరికం రోజురోజుకూ పెరుగుతున్నా వాటి పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. పార్టీ అకాడమిక్ సెల్ బాధ్యులు బోడపట్ల రవీందర్ మాట్లాడుతూ, వ్యవసాయం, కార్మిక రంగం, ప్రభుత్వ రంగ సంస్థలపై కేంద్ర ప్రభుత్వం నిరంతర దాడులు చేస్తూ ప్రజల హక్కులను కాలరాస్తోందన్నారు. మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజల అసలు సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. దేశ స్వావలంబనను, రాజ్యాంగ విలువలను పరిరక్షించేందుకు ప్రజలు సంఘటిత పోరాటాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. ప్రజల హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సీపీఐ(ఎం) చేపట్టే ఉద్యమాలను బలోపేతం చేయాలని, ప్రజలందరూ ఐక్యంగా ముందుకు రావాలని వక్తలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్, జిల్లా పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనువాసురావు, జిల్లా కమిటీ సభ్యులు షేక్ మీరాసాహెబ్, ఎం.ఏ. జబ్బార్, ఎస్. నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, మండల కార్యదర్శులు బత్తిని ఉపేందర్, బొడపట్ల సుదర్శన్, షేక్ నాగులు మీరా, నాయకులు వజేనేపల్లి శ్రీనువాసురావు, పత్తిపాక నాగసులోచన, మాజీ కార్పొరేటర్ యర్రా గోపి తో పాటు ఖమ్మం నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ముదిగొండ గ్రంథాలయానికి మహర్దశ

**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 27 (జనంసాక్షి)**
ఖమ్మం జిల్లా ముదిగొండ మండల కేంద్రంలో గ్రంథాలయానికి మహర్దశ పట్టుకుంది. తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు సహకారంతో పాత గ్రంథాలయ స్థానంలో నూతన గ్రంథాలయం నిర్మాణానికి నిధులు మంజూరైయినాయి. ప్రభుత్వం నుంచి రెండు కుంటల స్థలం గ్రంథాలయానికి అందించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో నూతన గ్రంథాలయం రూపొందించుకుంటుంది. ఖమ్మం జిల్లాలో పలు గ్రంథాలయాల ను సందర్శించి గ్రంథాలయాల అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో గ్రంథాలయాలు అభివృద్ధి జరగనున్నది. ఈ సందర్భంగా ముదిగొండ గ్రంథాలయానికి కేటాయించిన స్థలాన్ని నిన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా శనివారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు జే భాస్కరరావు సుమలత శ్రీనివాసరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

